పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక.. మన 'నామా'ను గెలిపిద్దాం

బీఆర్ఎస్ నాయకులతో నామా తనయుడు పృథ్వీతేజ

అశ్వారావుపేట: మాట్లాడుతున్న పృథ్వీతేజ

అశ్వారావుపేట, మే 9: ''పార్లమెంటులో మన జన వాణిని ఎలుగెత్తి వినిపించి, తెలంగాణ గొంతుకగా నిలిచిన నేత, సుదీర్ఘ రాజకీయ అనుభవం గడించిన ప్రజల మనిషి నామా నాగేశ్వర రావును ఖమ్మం ఎంపీగా గెలిపిద్దామని ఆయన తనయుడు నామా పృథ్వీతేజ అన్నారు. ఆయన శుక్రవారం బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఇక్కడ సమావేశమ య్యారు. పృథ్వీతేజ మాట్లాడుతూ.. నామా నాగేశ్వరరావు ఘన విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కోరారు. తెలంగాణ గళాన్ని పార్లమెంటులో విని పించిగలిగేది ఒక్క నామా మాత్రమేనని, ఆయనతోనే ఖమ్మం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలే ఇప్పటికీ లబ్ధిదారులకు అందుతున్నా యని, కాంగ్రెస్ హామీలేవీ అమలుకు నోచుకోవడం లేదని చెప్పారు. ఈ అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, బీఆ ర్ఎస్‌ను ఘన విజయం అందించాలని కోరారు. ఎంపీపీ జల్లి పల్లి శ్రీరామమూర్తి, నాయకులు రావు జోగేశ్వరరావు, వగ్గెల పూజ, భూక్యా ప్రసాదరావు, చిన్నంశెట్టి వెంకట నరసింహం, యూఎస్ ప్రకాశ్‌రావు, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, మందపాటి మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, జి.శ్రీరా మ్మూర్తి, రఘురామ్, లీలాప్రసాద్, చందా వెంకట నర్సయ్య, చిప్పనపల్లి శ్రీను, తాళం సూరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

అన్నపురెడ్డిపల్లి, మే 9: ఎన్నికల గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆయన గురు వారం మండలంలోని అబ్బుగూడెం, పెంట్లంలో ఉపాధి కూలీ లను కలిసి ఓట్లు అర్థించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్య మని అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాక ర్‌రావు, జడ్పీటీసీ సభ్యురాలు భారత లాలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అయిలూరి కృష్ణారెడ్డి, నాయకులు కొత్తూరి వెంకటేశ్వ రరావు, భూపతి నరసింహారావు, భారత రాంబాబు, వేముల హరీష్, గోపీనాథ్,అచ్చన రామకృష్ణ, ఇనపనూరి రాంబాబు, రమేష్, నాగరాజు, వెంకటేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

తులం బంగారం ఏమాయె..?

చంద్రుగొండ, మే 9: ఆడ పిల్లల పెళ్లికి తులం బంగారం ఇస్తా మన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ఆ పార్టీ నాయకులను ప్రజలు ప్రశ్నించాలని, నిలదీసి అడగాలని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చాడు. మండలంలోని తిప్పనపల్లి పంచాయతీలో గురువారం ఉపాధి హామీ పథకం పనుల వద్ద కూలీలతో మాట్లాడారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ ఎందుకు చేయలేదో, రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదో, మహిళలకు నెల నెలా రెండున్నర వేల రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదో, పింఛన్‌ను నాలుగువేలకు ఎందుకు పెంచలేదో ప్రశ్నించాలని కోరారు. ప్రజల పక్షాన పోరాడే నామా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జడ్పీటీసీ సభ్యుడు కొణకండ్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వర రావు, నాయకులు గాదె లింగయ్య, మేడా మోహన్‌రావు,చిన్నం రామకృష్ణ, కళ్లెం వెంకటేశ్వర్లు, అంచ కృష్ణ, సయ్యద్ గఫార్ మియా, అంచ సత్యనారాయణ, వేల్పుల ఉపేందర్, కన్నెబో యిన ఉపేందర్, రాము, సుంకర రామారావు, అంచ శ్రీను, లింగమూర్తి, సయ్యద్ యాకూబ్, సైదాబీ, ఆసిఫ్, జైలానీ తది తరులు పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం

చుంచుపల్లి, మే 9: నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ మండలంలోని బాబూక్యాంప్ పంచాయతీలో ఎంపీ టీసీ సభ్యుడు కూసన వీరభద్రం గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. నాయకులు ఎలుక చందర్, ఎల్దండి సదామో హన్, రవి, యోగానందం, నవీన్, దీపక్, బాబా, లలిత, లల్లీ, లలిత, కళావతి, మున్నీ, రుబీనా, జుబేదా పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్: బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

పాల్వంచ: బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



సింగరేణి: ప్రచారంలో నామా నాగేశ్వరరావు

పాల్వంచ, మే 9: బీఆర్ఎస్ నాయకులు గురువారం పట్ట ణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంతపురి రాజు గౌడ్ (పట్టణ అధ్యక్షుడు), నారకట్ల రాజశేఖర్, దరిమెళ్ల మురళీకృష్ణ, బచ్చల శ్రీను, ముత్యాలు, అబ్బాస్, సమ్మక్క, నాగ మణి, భాగ్యమ్మ, అనూష, ప్రదీప్, స్రవంతి, నాగలక్ష్మి తదిత రులు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్, మే 9: నామా నాగేశ్వరావును గెలిపించా లని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండలంలో గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కిలారు నాగేశ్వరావు, మల్లెల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్, మే 9: పట్టణంలోని 2, 24 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మిట్టపల్లి కిరణ్, నగేష్, మౌలా, నరసింహ, లక్ష్మణ్, భీమ్, శంకర్, సాగర్, ప్రశాంత్, బొమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దమ్మపేట, మే 9: ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కుమా రుడు పృథ్వీతేజతో కలిసి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం దమ్మపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు రావు జోగేశ్వరరావు, గార పాటి సూర్యనారాయణ, దారా యుగంధర్ తదితరులు పాల్గొ న్నారు.

రామవరం, మే 9: నామా నాగేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ఆయన కుమారుడు నామా భవ్యతేజ సతీసమేతంగా గురువారం సింగరేణి కార్మిక ప్రాంతంలో ప్రచారం చేశారు. నాయకులు బదావత్ శాంతి, సంకుబాపన అనుదీప్, గుమ్మడి సాగర్, రాందాస్, స్రవంతి, రవి, రాజేంద్రప్రసాద్, యూసుఫ్, ఐలయ్య, బావు సతీష్, మందుల జయరాజు, శ్రీనివాస్, బాచీ, చిచ్చు ప్రదీప్, నాగమణి పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, మే 9: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తాండ్ర యుగంధర్, మిండా శ్రీను, నాగమహేశ్వరావు, కె నవీన్, చంద్రకళ, తల్లాడి వెంకటేశ్వరావు, చంద్రరావు, బరగడ కృష్ణ, నారం రాజశేఖర్, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నన్ను ఆశీర్వదించండి

కొత్తగూడెం సింగరేణి/రామవరం, మే 9: పార్లమెంట్ ఎన్ని కల్లో ఓటర్లు కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5, వర్క్‌షాప్, హెడ్డాఫీస్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనను గెలిపించాలని సింగరేణీయులను కోరారు. నాయ కులు కాపు కృష్ణ, వనమా రాఘవేందర్‌రావు, ఉప్పలపాటి వెంకటరమణ, కూసన వీరభద్రం, దామోదర్, తుమ్మ శ్రీని వాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ బదా వత్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

మోరంపల్లి బంజర్‌లో ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద సూచనలు చేస్తున్న ఎన్నికల అబ్జర్వర్

సారపాక, మే 9 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు, ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టుల వద్ద అకౌంటింగ్ బృందాలు, వీడియో సర్వేయింగ్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తతో ఉండి పకడ్బంధీగా చర్యలు చేప ట్టాలని ఎన్నికల అబ్జర్వర్ రచిత్‌రాజ్ సూచించారు. గురువారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ వద్ద ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టును సందర్శించారు. ఎన్నికల అబ్జర్వర్ రచిత్ రాజ్‌కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, ఏఎస్పీ పంకజ్ పరితోష్, ఆర్డీవో దామోదర్‌రెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన చెక్‌పోస్టు వద్ద రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో ఎంపీ బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బు, మద్యం రవాణా చేసే అవకాశం ఉన్నందున మోటారుసైకిల్ మొదలుకుని పెద్ద వాహనాల వరకు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వ హించాలని, తనిఖీల్లో పట్టుబడిన డబ్బు, ఇతర వస్తువులు ప్రతిదీ రికార్డులో పొందుప ర్చాలని, ప్రతిదీ వీడియో కవరేజ్ చేయాలన్నారు. అనంతరం సారపాకలోని బీపీఎల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో తప్పనిసరిగా కరెంటు, మంచినీటి సౌకర్యం, మెడికల్ క్యాంపులు, పోలింగ్ సిబ్బంది, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లు బారులు తీరి ఉన్నప్పుడు వారికి ఎండ తగలకుండా షామియానా(టెంట్లు) సైతం ఏర్పాటు చేయాలని, మంచినీటితో పాటు మజ్జిగ ప్యాకెట్లు కూడా సరఫరా చేయాలని అందుకు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్, మణుగూరు తహశీల్దార్లు ముజాహిద్, రాఘవరెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, పాల్వంచ సీఐ వినయ్‌కుమార్, ఎస్సైలు సుమన్, నాగభిక్షం, ఈవో కంది మహేష్, ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్యలు పాల్గొన్నారు.

ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి

భద్రాచలం, మే 9: అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ల వద్ద సిబ్బంది ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఎన్నికల అబ్జర్వర్ రచిత్‌రాజ్ అన్నారు. గురువారం కూనవరం రోడ్డులో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టీ అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్ షోలను తప్పనిసరిగా రికార్డుచేసి ఎన్నికల సంఘం సూచన మేరకు రికార్డుల్లో పొందు పరచాలన్నారు. ప్రచార ఖర్చులు, ఇతర ఖర్చులకు ప్రత్యేక రిజిష్టర్ నిర్వహించాలన్నారు. అనుమతి తీసుకున్న వాహనాల కంటే ఎక్కువ వాహనాలు ఉన్నట్లయితే వాటి అనుమతి రద్దు చేయాలని పేర్కొన్నారు. జప్తు చేసిన నగదు, ఇతర సమాచారం నిర్దిష్ట ఫార్మాట్లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా నమోదు చేయాలని తెలిపారు. తనిఖీలో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు కాన్వాయ్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ దామోదరరావు, భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్, ఏఈవో వేల్పుల శ్రీనివాస్, ఎఫ్ఎ స్‌టీ బృంద సభ్యులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పర్ణశాల రామయ్యను దర్శించుకున్న ఎలక్షన్ అబ్జర్వర్

పర్ణశాల, మే 9: పర్ణశాల రామయ్యను ఎలక్షన్ అబ్జర్వర్ రచిత్ రాజు గురువారం దర్శించుకున్నారు. భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్‌తో కలిసి స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పంచ వటి నారచీరెల ప్రాంతాన్ని సందర్శించి ఆలయ విశిష్టతను తెలుసుకున్నారు. వారి వెంట భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు ఉన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కవిత గెలుపునకు విస్తృత ప్రచారం

భద్రాచలంలో..

మణుగూరు టౌన్‌లో..

పర్ణశాలలో..

భద్రాచలం, మే 9: మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం గురు వారం పట్టణంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆకోజు సునీల్, నర్సింహారావు, రాఘవులు, ఇమామ్, ఖాసీం, శ్రావణి, నర్సింహులు, ప్రదీప్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం, మే 9: మండలంలోని తూరుబాక గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం చేశారు. అన్నె సత్యనారాయణమూర్తి, బొల్లి వెంకట్రావు, భూక్యా చందూనాయక్, కుమ్మరికుంట్ల సూర్య, రవీంద్ర, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, మే 9: మండలంలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, లక్ష్మీపురం, వేపలగడ్డ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రచారం చేశారు. కామిరెడ్డి శ్రీలత, పోతిరెడ్డి గోవిందరెడ్డి, వల దాసు సాలయ్య, వసంత, కుందూరు పెద్దిరెడ్డి, బత్తిన రామకృష్ణ, సానికొమ్ము రామచంద్రారెడ్డి, గాదె ప్రభా కర్‌రెడ్డి, యారం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం, మే 9: మండలంలోని చిరుమళ్ల, వట్టంవారిగుంపు, పోలకమ్మతోగు గ్రామాల్లో బీఆర్ ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. రావుల సోమయ్య, ఊకే రామనాథం, రాము పాల్గొన్నారు.

అశ్వాపురం, మే 9: కవితను గెలిపించాలని బీఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు గురువారం ప్రచారం చేశారు. సూదిరెడ్డి సులక్షణ, కంచుగట్ల వీర భద్రం, ఈదర సత్యనారాయణ, సూదిరెడ్డి గోపిరెడ్డి, రాయల ప్రసాద్, భూక్యా చందూలాల్, చిలకా వెంక టరామయ్య, గద్దల రామకృష్ణ, ఎస్‌డీ యాకూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: మండలంలోని కూనవరం పంచాయతీలో నాయకులు ప్రచారం చేశారు. ఏనిక ప్రసాద్, తాటి సరిత, వల్లభనేని రమణ, మడి వీరన్న, వంక సూరయ్య పాల్గొన్నారు. సింగరేణి ప్రాంతంలో టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకట్, బంగారి పవ న్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, పద్దం శ్రీనివాస్, యర్రపు వినయ్‌కుమార్, గుగులోత్ రమేశ్, సమ ర్పన్, రేవంత్, రవి తదితరులు ప్రచారం చేశారు.

పినపాక, మే 9: మండలంలోని అమరవరం, జానంపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పగడాల సతీశ్‌రెడ్డి, కాయం శేఖర్, పొనుగోటి భద్రయ్య, రవివర్మ, కామేశ్వరరావు, రాయల సత్యనారాయణ, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

టేకులపల్లి, మే 9: మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్య నారాయణ, కుమ్మరి కిరణ్, బర్మావత్ శివకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

సారపాక, మే 9: మండలంలో బీఆర్ఎస్ నాయ కులు గురువారం విస్తృతంగా ప్రచారం చేశారు. బిక్క సాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, కొనకంచి శ్రీను, బెజ్జంకి కనకాచారి, చుక్కపల్లి బాలాజీ, తిరు పతి ఏసోబు, తుపాకుల రవికుమార్, చట్టు ఆంజనే యులు, పంగి సురేష్, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, చల్ల కోటి పూర్ణ, బిట్ర సాయిబాబా, కాకాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పర్ణశాల, మే 9: దుమ్ముగూడెం మండలంలోని పర్ణ శాల, చిన్నబండ్రేవు, గౌరారం, తాటివారిగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహిం చారు. రేసు లక్ష్మి, అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు తదితరులు పాల్గొన్నారు.

నేడు మణుగూరులో కవిత ప్రచారం

మణుగూరు టౌన్, మే 9: మహబూబాబాద్ పార్ల మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత శుక్రవారం సాయంత్రం మణుగూరు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని కోరారు.

రోజంతా బిజీబిజీ.. కాసేపు రిలాక్స్

బోటింగ్ చేస్తున్న అధికారులు

పాల్వంచ రూరల్, మే 9: మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల విధుల్లో బిజీ బిజీగా ఉన్న అధికారులు.. తమలోని మానసికపరమైన ఒత్తిడిని దూరం చేసుకునేందుకు ఇలా కిన్నెరసాని ప్రాజెక్టుకు వచ్చారు. అక్కడి ప్రకృతి అందాలను, జింకలను చూశారు. రిజర్వాయర్‌లో బోటింగ్ చేశారు. వీరిలో మహబూబాబాద్ ఎంపీ నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ రితీక్‌రాజ్, ఎస్సీ కార్పొరేషన్ లైజనింగ్ ఆఫీసర్ బాలరాజు, మరో అధికారి దినేష్ ఉన్నారు.

కిన్నెరసాని అందాలను ఆస్వాదిస్తున్న అధికారులు

ఎదురు కాల్పుల్లో మావోయిస్టు హతం

కొత్తగూడెం క్రైం, మే 9 : మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మావోయిస్టు హతమయ్యాడు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్–ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల్లో గురువారం చోటు చేసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబంద్ జిల్లా సరిహద్దుల్లో మావో యిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం పోలీస్ ఉన్నతాధికారులకు అందింది. దీంతో గరియాబంద్ జిల్లా నవరంగ్‌పూర్ పోలీసులు, ఒడిశా రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ గ్రూప్(ఎస్ఓజీ) బలగాల సంయుక్త ఆధ్వర్యంలో శోభా పోలీస్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారస పడి జవాన్లపైకి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగాయి. ఇరువర్గాల మధ్య సుమారు 20 నిమిషాలపాటు భీకరపోరు జరిగినట్లు తెలుస్తోంది. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్లు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గం లోకి పారిపోయారు. కాల్పుల విరమణ తర్వాత జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఘటనా స్థలం నుంచి ఓ మావోయిస్టు మృతదేహంతోపాటు వారికి సంబంధించిన ఆయుధ, వస్తు సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

మెరిట్ ప్రకారం కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం

భద్రాచలం, మే 9: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కళాశాలల్లో చదువు తున్న విద్యార్థినీ, విద్యార్థులకు మెరిట్ ప్రకారం కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశ మంది రంలో జిల్లాలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, కన్వీనర్ల కమిటీ సభ్యులతో సమావేశంలో పీవో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు మెరిట్ ప్రకారం కార్పొ రేట్ కళాశాలలకు దరఖాస్తు చేసుకోవాలని, మెరిట్‌ప్రకారం ఎంపిక చేసి కొత్తగూడెంలోని కృష్ణవేణి కార్పొరేట్ కళాశాలలో, హాస్టల్లో వస తితోపాటు ఉచిత విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరు గుతుందన్నారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, డీఆర్ డీవో విద్యాచందన, డీఐవో సులోచన, డీడబ్ల్యూవో వేల్పుల విజేత, బీసీ వెల్ఫేర్ అధికారిణి ఇందిర, సాంఘీక సంక్షేమ అధికారిణి అన సూయ, మండల సమాఖ్య వీవోఏ కామేశ్వరీ పాల్గొన్నారు.

చెక్‌పోస్టు సందర్శన

పినపాక, మే 9: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏడూళ్లబ య్యారం అడ్డరోడ్‌లో ఏర్పాటుచేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టును మహ బూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రామ్‌కుమార్ గోపాల్ గురువారం సందర్శించారు. చెక్‌పోస్టులోని పలు రికార్డులను పరిశీలించారు. ప్రతీ వాహనాన్ని పరిశీలించాలని, అధిక మొత్తంలో నగదు తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కార్యక్ర మంలో ఎస్ఎస్‌టీ అధికారి కొమరం లక్ష్మణ్‌రావు, సీఆర్‌పీఎఫ్ పోలీ సులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి

భద్రాచలం, మే 9: అమ్మ ఆదర్శ పాఠశాలల్లోని అన్ని రూముల్లో ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని డీఈవో వెంకటేశ్వరాచారి అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపికైన స్కూళ్లను యన గురువారం సంద ర్శించారు. ఆయన మాట్లాడుతూ మిగిలిన పనులను జూన్ మొదటి వారం లోపు పూర్తి చేయాలని హెచ్ఎంలను ఆదేశించారు. కార్యక్ర మంలో అకడమిక్ కోఆర్డినేటర్ నాగరాజశేఖర్, సీఆర్పీలు, హెచ్ ఎంలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఎవరూ చేరలేదు

భద్రాచలం, మే 9: బీఆర్ఎస్ పార్టీకి చెందిన 300మంది కాంగ్రెస్ పార్టీలో చేరారని వస్తున్న వార్తలు అవాస్తవమని, కాంగ్రెస్ పార్టీలో ఎవరూ చేరలేదని భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు మానె రామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలో వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు చేరినట్లు ప్రచార మాధ్యమాల్లో వైరల్ అయిం దన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గత కొంతకాలంగాపార్టీకి దూరంగా ఉన్నవారు, బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినవారు మాత్రమే చేరారని పేర్కొన్నారు. కొంతమందిని బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేసిం దని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడకుండా ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపునకు శక్తి వంచనలేకుండా కృషి చేయాలని పిలు పునిచ్చారు. కష్టకాలంలో పార్టీతో ఉన్నవారికి భవిష్యత్ ఉంటుందని, పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరిక

పర్ణశాల, మే 9: దుమ్ముగూడెం మండలం చిన్నబండ్రేవు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మేకల రవి బీఆర్ఎస్‌లో చేరారు. రవిని నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి మానె రామకృష్ణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అన్నె సత్యనారాయణమూర్తి, సాగి శ్రీనివాసరాజు, తంతరపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు 16 గొర్రెలు మృతి

పాల్వంచ రూరల్, మే 9: మండలంలోని బిక్కుతండాలో గురువారం సాయంత్రం పిడుగుపాటుకు 16 గొర్రెలు మృతి చెందాయి. పాల్వంచ పట్టణంలోని వెంగళరావు కాలనీకి చెందిన రైతు వేల్పుల రాజు, తన 22 గొర్రెలను మేపేందుకు సమీపంలోని బిక్కుతండా శివారుకు గురువారం మధ్యాహ్నం వెళ్లాడు. సాయంత్రం వేళ ఈదురుగాలులతో కూతడిన వర్షం మొదలైంది. మందలోని 16 గొర్రెలు కొంచెం దూరంగా చెట్టు కిందికి వెళ్లాయి. ఆ చెట్టుపై పిడుగు పడడంతో అవన్నీ మృతిచెందాయి. వీటి విలువ రెండు లక్షల రూపాయలు ఉంటుందని వేల్పుల రాజు తెలిపాడు.

పలుచోట్ల వర్షం

కొత్తగూడెం టౌన్/లక్ష్మీదేవిపల్లి/పాల్వంచ/బూర్గుంపాడు, మే 9: జిల్లాలోని కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ, బూర్గుంపాడు తదితర ప్రాంతాల్లో గురువారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. పలు రహదారులు వరదనీటితో జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో వృక్షాలు నేలకూలాయి.

వర్గాల వైరం.. ఎమ్మెల్యే మౌనం..

- ములకలపల్లిలో 'జారె' ఎదుటే మూడు వర్గాల వాగ్వాదం
- కాంగ్రెస్‌లో అన్నీ తామే అవుతున్న 'పొంగులేటి' వర్గ నేతలు
- తమను కలుపుకోవట్లేందంటున్న తుమ్మల, భట్టి వర్గాలు

ములకలపల్లిలో ఎమ్మె